"మధురమైన పిల్లలూ - తండ్రి మీకు జ్ఞానమనే కస్తూరిని ఇస్తారు, కావున ఇటువంటి తండ్రిపై మీరు బలిహారమవ్వాలి, తల్లి-తండ్రిని ఫాలో చేసి పావనముగా తయారుచేసే సేవను చేయాలి"

ప్రశ్న:- అదృష్టవంతులైన పిల్లలు ఎవరైతే ఉన్నారో, వారి గుర్తులు ఏమిటి?

జవాబు:- అదృష్టవంతులు అనగా సౌభాగ్యశాలి పిల్లలు బాగా చదువుకుంటారు మరియు చదివిస్తారు. వారు పక్కా నిశ్చయబుద్ధి కలవారిగా ఉంటారు. ఎప్పుడూ తండ్రి చేతిని విడిచిపెట్టరు. వ్యాపారాలు మొదలైనవాటిలో ఉంటూ ఈ కోర్సును కూడా చేస్తారు. చాలా సంతోషంగా ఉంటారు. కానీ ఎవరి అదృష్టంలో ఉండదో, వారు లాటరీ లభిస్తున్నా సరే దానిని పోగొట్టుకుంటారు.

గీతము:- భోళానాథుని కన్నా అతీతమైనవారు... (భోలేనాథ్ సే నిరాలా...)

ఓంశాంతి. ఎవరికైతే అసలేమీ తెలియదో వారిని భోళా అని అనడం జరుగుతుంది. తప్పకుండా మనుష్యులైన మనము ఎంత భోళాగా ఉండేవారము అనేది ఇప్పుడు పిల్లలకు తెలుసు, మాయ ఎంత భోళాగా చేస్తుంది. తండ్రి ఎవరు అనేది కూడా తెలియదు. తండ్రి అని అంటూ పిలుస్తారు కానీ వారిని తెలుసుకోరు, అలాగే తండ్రి నుండి ఏ ఆస్తి లభిస్తుంది అనేది కూడా తెలియదు! మరి భోళా అనే అంటారు కదా. భోళా అని అన్నా, తెలివితక్కువవారు అని అన్నా, విషయము ఒక్కటే. ఈ సమయంలో అందరూ తెలివితక్కువ వారిగా అయ్యారు, అంతేకాక వారికి ఆ తెలివితక్కువతనం యొక్క గర్వం కూడా ఉంది. పిల్లలూ, మీకు తండ్రి గురించి తెలుసు మరియు వారి నుండి వింటున్నారు. ఇకపోతే ఆత్మకు దేహీ-అభిమానిగా అయ్యే శ్రమ చేయాల్సి ఉంటుంది. స్వయంగా బాబా కూర్చుని నేర్పిస్తారు - ఓ ఆత్మలు, దేహీ-అభిమానులుగా అవ్వండి, స్వయాన్ని పారలౌకిక తండ్రికి పిల్లలము అని నిశ్చయం చేసుకోండి. లౌకిక తండ్రి గురించైతే తెలుసు, కానీ మీరు ఎంత భోళాగా ఉన్నారంటే, మీకు పారలౌకిక తండ్రి గురించి తెలియదు. ఈ విషయాలను పరమపిత పరమాత్మ అర్థం చేయిస్తున్నారని ఇప్పుడు పిల్లలైన మీ బుద్ధిలో కూర్చుంది. మీరు చిన్న పిల్లలు కాదు, మీ ఇంద్రియాలైతే పెద్దవిగానే ఉన్నాయి. తండ్రి అర్థం చేయిస్తారు - ఒకవేళ స్వయాన్ని దేహముగా భావించినట్లయితే తండ్రిని స్మృతి చేయలేరు. స్వయాన్ని దేహీ-అభిమానిగా భావించండి. పిల్లలూ-పిల్లలూ అని తండ్రి శరీరాలను కాదు, ఆత్మలను పిలుస్తారు. మరియు పిల్లలైన ఆత్మలందరూ శివుడిని (పరమాత్మను) బాబా అని అంటారు, ఏ ఆత్మను గాని లేక బ్రహ్మను గాని అలా అనరు. వీరు కూడా వారి పుత్రుడు. మన అనంతమైన తండ్రి వీరిలోకి వచ్చారని ఇప్పుడు మీకు తెలుసు. కావున తండ్రిని స్మృతి చేయాల్సి ఉంటుంది. 84 జన్మల చక్రాన్ని కూడా స్మృతి చేయాల్సి ఉంటుంది. ఇది అనంతమైన 5 వేల సంవత్సరాల నాటకము. మీరు పాత్రధారులు. ఇప్పుడు మీకు డ్రామా యొక్క ఆదిమధ్యాంతాల గురించి తెలిసింది. కావున మొత్తం చక్రమంతా బుద్ధిలో తిరగాలి. మీ పేరు ఎంత ప్రసిద్ధమైనది - స్వదర్శన చక్రధారి, మళ్ళీ భవిష్యత్తులో మీరు చక్రవర్తి రాజులుగా అవుతారు. 84 జన్మల కథ చక్రములో నిరూపించబడుతుంది. ఇప్పుడు మీరు తండ్రికి చెందినవారిగా అయ్యారు, ఇది స్మృతిలో ఉంచుకోవాలి. ఎంతగా అంధులకు చేతికర్రగా అవుతారో అంతగా వీరు దయార్ద్ర హృదయులు అని తండ్రి భావిస్తారు. దయ చూపించండి, కృప చూపించండి అని అంటారు. తండ్రి ఏ కృపను చూపిస్తారో మీకు తెలుసు. తండ్రి లభించారంటే ఎంత సంతోషం ఉండాలి. ఇప్పుడు మీరు మీ కాళ్ళపై నిలబడాలి. ఏ విధంగానైతే సెంటర్ తన కాళ్ళపై తాను నిలబడాలి అని అంటారు కదా, అలా మీరు కూడా మీ కాళ్ళపై మీరు నిలబడాలి. ఉన్నతోన్నతమైన పురుషార్థం చేయాలి, తల్లి-తండ్రిని ఫాలో చేయాలి. లౌకికంలో పిల్లలు తండ్రిని ఫాలో చేసి పతితులుగా అవుతారు. ఇక్కడైతే పారలౌకిక తండ్రి గురించి చెప్పడం జరుగుతుంది - వారి శ్రీమతముపై నడవాలి. బాబా-మమ్మాను చూడండి, వారి వ్యాపారమేమిటి? పతితులను పావనముగా చేయడము. ఇతర ధర్మపితలు ఎప్పుడైతే వస్తారో, అప్పుడు వారి ధర్మానికి చెందిన ఆత్మలు పై నుండి వస్తారు. అక్కడ కన్వర్ట్ చేసే విషయము ఉండదు. ఇక్కడ కన్వర్ట్ చేయాలి, శూద్రులను బ్రాహ్మణులుగా చేయాలి. దీని గురించి మీరు కృషి చేయాల్సి ఉంటుంది. మీరు ఎంత లిటరేచర్ ఇస్తారు. వారు చూసి చింపివేస్తారు.

పిల్లలైన మీరు రూప్ బసంత్. తండ్రి ఎలా ఉన్నారో, పిల్లలైన మీరు అలాగే ఉన్నారు. మీరు జ్ఞాన వర్షాన్ని కురిపించాలి. ఈ చిత్రాలు చాలా బాగున్నాయి. త్రిమూర్తి చిత్రము తప్పకుండా పెద్దదిగా ఉండాలి, ఇందులో తండ్రి మరియు వారసత్వం, రెండు వచ్చేస్తాయి. తండ్రి లేకుండా తాతగారి వారసత్వం ఎలా లభిస్తుంది. శ్రీకృష్ణుని చిత్రము అందరికీ

బాగా అనిపిస్తుంది. కాకపోతే 84 జన్మల గురించి రాసిన వివరణ బాగా అనిపించదు. వారికి చిత్రము బాగా అనిపిస్తుంది, మీకు విచిత్రుడు బాగా అనిపిస్తారు ఎందుకంటే తండ్రి మీకు - ''ఆత్మ-అభిమానీ భవ'' అని చెప్పారు. మీరు స్వయాన్ని విచిత్రులుగా భావిస్తారు, అందుకే స్మృతి కూడా విచిత్రుడైన పరమాత్మనే చేస్తారు. తండ్రి రచయిత కావున తప్పకుండా కొత్త ప్రపంచాన్నే రచిస్తారు. అందులో లక్ష్మీ-నారాయణుల రాజ్యముండేది. లక్ష్మీ-నారాయణుల చిత్రాన్ని కూడా తయారుచేసారు మరియు అందులో సర్వగుణ సంపన్నులు, 16 కళల సంపూర్ణులు... అని రాసి ఉంది. లక్ష్మీ-నారాయణులు మహారాజు-మహారాణి, కావున మేము తండ్రిని స్మృతి చేసి ఈ విధంగా అవుతున్నాము అని నషా ఉంటుంది. అందుకే ఎల్లప్పుడూ బాబా-బాబా అని అంటూ ఉండండి మరియు భవిష్య పదవిని కూడా స్మృతి చేయండి, అప్పుడు సత్యయుగములోకి వెళ్తారు. ఏ విధంగానైతే ఒక ఉదాహరణ ఇస్తారు - నేను గేదెను, నేను గేదెను... అని అనడంతో గేదెగా భావించడం మొదలుపెట్టాడు. కానీ కేవలం అనడంతో ఎవరూ అలా తయారవ్వరు. ఇకపోతే మీకు తెలుసు - ఆత్మనైన నేను నరుని నుండి నారాయణునిగా అవుతున్నాను. ఇప్పుడు బికారిగా ఉన్నాను, ఇది ఆశ్చర్యము. అక్కడ కేవలం ఒక్కరే రాజ్యం చేయరు. వారి వంశము నడుస్తుంది. వారికి పిల్లలు ఉంటారు. 1250 సంవత్సరాలు కేవలం లక్ష్మీ-నారాయణులు మాత్రమే రాజ్యం చేస్తారా. సత్యయుగంలో ఆయుష్షు ఎక్కువ అని అంటారు, కానీ ప్రజలు కూడా కావాలి కదా. మీ బుద్ధిలో జ్ఞాన పరాకాష్ఠ ఉండాలి.

మీరు ఎవరి ముందైనా చిత్రాన్ని ఉంచి, భారత్ స్వర్గంగా ఉండేదని అర్థం చేయించండి. ఇప్పుడు పాత ప్రపంచము నరకముగా ఉంది, కావున మనము స్వర్గవాసులుగా ఉండేవారమని, ఇప్పుడు నరకవాసులుగా ఉన్నామని, మళ్ళీ స్వర్గవాసులుగా అవుతున్నామని పక్కాగా ఉండాలి. సత్యయుగములో లక్ష్మీ-నారాయణుల రాజ్యము, త్రేతాలో సీతా-రాముల రాజ్యము ఉండేది, కావున అందరూ స్వర్గవాసులుగా ఉండేవారు. ఈ చక్రములో 84 జన్మల చక్రము నిరూపించబడుతుంది. వృక్షములోనేమో పూజ్యనీయుల నుండి పడిపోయి పూజారులుగా ఎలా అవుతారు అన్నది నిరూపించబడుతుంది. మీరంటారు - ఈ సమయంలో అందరూ నాస్తికులుగా ఉన్నారు ఎందుకంటే తండ్రి గురించి తెలియదు. అందరూ స్మశానవాటికలో పడి ఉన్నారని ఇప్పుడు మీకు తెలుసు. పిల్లలైన మీరు గుప్తముగా ఉన్నారు. ఇంగ్లీష్ లో అండర్ గ్రౌండ్ అని అంటారు. అక్కడ ఎవరూ అండర్ గ్రౌండ్ లో లేరు, మీరు అండర్ గ్రౌండ్ లో ఉన్నారు. మీ గురించి ఎవరికీ తెలియదు. ఇక్కడ సమ్ముఖములో కూర్చున్నారు కావున ఆనందం కలుగుతుంది. అనంతమైన తండ్రి పరంధామం నుండి వచ్చి వీరిలోకి ప్రవేశించి చదివిస్తారు. చక్రం యొక్క రహస్యాన్ని అర్థం చేయిస్తారు. ఇకపోతే మొత్తం రోజంతా సవారీ జరగదు. తండ్రి అంటారు - నేను సేవ చేస్తాను, పిల్లల పేరును ప్రఖ్యాతం చేసేందుకు నేను ప్రవేశిస్తాను. కావున తండ్రి అంటారు - పిల్లలూ, స్వదర్శన చక్రధారి భవ, శంఖధారి భవ. మీరు జ్ఞాన శంఖాన్ని మ్రోగించాలి. శంఖము అనండి, మురళి అనండి, విషయము ఒక్కటే. వారు శ్రీకృష్ణుడికి మురళిని చూపించారు. శ్రీకృష్ణుడు ఆట-పాటలలో రత్నజడిత మురళిని మ్రోగిస్తారు. అక్కడ జ్ఞాన మురళి ఉండదు. ఏ విధంగా కల్పక్రితం సత్యయుగములో పాత్రను అభినయించారో, అలా ఇప్పుడు అభినయిస్తారని పిల్లలైన మీరు బుద్ధిలో ఉంచుకోవాలి. ఇకపోతే బాబా నుండైతే వారసత్వాన్ని తీసుకోవాలి. కానీ పిల్లలు ఇంటికి వెళ్తూనే మర్చిపోతారు. తండ్రి అంటారు - ఇక్కడి నుండి పక్కాగా అయి వెళ్ళండి. వ్యాపారాలు చేసుకోండి కానీ స్మృతి చేస్తూ ఉండండి. ఈ ఒక్క క్షణం యొక్క కోర్సును చేపట్టండి, ఎలాగైతే చాలా మంది వివాహం చేసుకుని కూడా చదువుకుంటారు, అలా మీరు కూడా వ్యాపారాలలో ఉంటూ చదువుకోండి. కుమార-కుమారీలకైతే ఇది చాలా సహజము. నాకు ఒక్క శివబాబా తప్ప ఇంకెవ్వరూ లేరు అన్నదే బుద్ధిలో ఉండాలి. బ్రహ్మ విషయంలో ఇలా చెప్పడం జరగదు.

బాబా అడుగుతారు - ఎప్పటి నుండి నిశ్చయం ఏర్పడింది? ఒకవేళ నిశ్చయం ఉంటే - తండ్రి ఎంతవరకైతే చదువుకుంటూ చదివించండి అని చెప్తూ ఉంటారో, అంతవరకు ఇలాంటి తండ్రిని విడిచిపెట్టకూడదు. పిల్లలైన మీకు చాలా సంతోషం ఉండాలి. ఎలాగైతే పేదవారికి లాటరీ లభిస్తే పిచ్చివారి వలె అయిపోతారు. కానీ ఇక్కడ పిల్లలు వ్యాపారాలలోకి వెళ్ళి మర్చిపోతారు. అప్పుడు తండ్రి ఏమని భావిస్తారంటే - ఇంత పెద్ద లాటరీ ఇచ్చినా కానీ పిచ్చివారిలా అయిపోయారు. వీరి భాగ్యములో లేదు. అందుకే సౌభాగ్యశాలురను చూడాలంటే ఇక్కడే చూడండి... అని అంటారు. బాబా అంటారు - కల్పం తర్వాత బాబా లభించారు. బాబా-బాబా అని అంటూ ఉండండి, ఉదయమే లేచి స్మృతి చేయండి, ప్రియమైన వస్తువు ఏదైతే ఉంటుందో దానిపై బలిహారమవుతారు. మనం కూడా బాబాపై బలిహారమవుతాము. ఈ జ్ఞానము కస్తూరి వంటిది. మనం భారత్ యొక్క నావను తీరానికి చేర్చేవారము. మీరు సత్యనారాయణ కథను, అమరనాథుని కథను, మూడవ నేత్రం యొక్క కథను వినిపించేవారు, సత్యమైన తండ్రి యొక్క సత్యమైన బ్రాహ్మణ పిల్లలు, కావున లోపల ఏ విధమైన లోపము ఉండకూడదు. లోపము ఉన్నట్లయితే ఉన్నత

పదవిని పొందలేరు. అచ్ఛా!

మధురాతి-మధురమైన ఆత్మిక పిల్లలకు మాత పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

రాత్రి క్లాసు **28-3-68**

తండ్రి ఏమని అర్థం చేయించారంటే - ఇక్కడ అన్నింటినీ చూస్తూ, పాత్రను అభినయిస్తూ బుద్ధి తండ్రి వైపు ఉండాలి, ఇలాంటి ప్రాక్టీస్ ను చెయ్యండి. ఈ పాత ప్రపంచము సమాప్తమవ్వనున్నదని తెలుసు. ఈ ప్రపంచాన్ని వదిలి మనం మన ఇంటికి వెళ్ళాలి. ఈ ఆలోచన ఇంకెవ్వరి బుద్ధిలోనూ ఉండదు. ఇంకెవ్వరూ దీనిని అర్థం చేసుకోరు. ఈ ప్రపంచము ఇంకా చాలా కాలం కొనసాగనున్నదని వారు భావిస్తారు. పిల్లలైన మీకు తెలుసు - ఇప్పుడు మనము మన కొత్త ప్రపంచములోకి వెళ్తున్నాము. రాజయోగము నేర్చుకుంటున్నారు. కొంత కాలములోనే మనం సత్యయుగ కొత్త ప్రపంచములోకి లేక అమరపురిలోకి వెళ్తాము. ఇప్పుడు మీరు మారుతున్నారు. ఆసురీ మనుష్యుల నుండి మారి దైవీ మనుష్యులుగా అవుతున్నారు. తండ్రి మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేస్తున్నారు. దేవతలలో దైవీ గుణాలు ఉంటాయి. వారు కూడా మనుష్యులే. కానీ ఇక్కడి మనుష్యులలో దైవీ గుణాలు లేవు. ఇక్కడి మనుష్యులలో ఆసురీ గుణాలు ఉన్నాయి. ఈ ఆసురీ రావణ రాజ్యము ఇక ఉండదని మీకు తెలుసు. ఇప్పుడు మనము దైవీ గుణాలను ధారణ చేస్తున్నాము. మన జన్మ-జన్మాంతరాల పాపాన్ని కూడా యోగబలముతో భస్మం చేసుకుంటున్నాము. అలా చేస్తున్నారా లేదా, ఈ విషయంలో ప్రతి ఒక్కరికీ తమ స్థితి గురించైతే తెలుసు. ప్రతి ఒక్కరూ తమను తాము దుర్గతి నుండి సద్గతిలోకి తీసుకురావాలి అనగా సత్యయుగములోకి వెళ్ళేందుకు పురుషార్థం చెయ్యాలి. సత్యయుగములో ఉన్నది విశ్వ రాజ్యాధికారము. అక్కడ ఒకే రాజ్యముంటుంది. ఈ లక్ష్మీ-నారాయణులు విశ్వ మహారాజులు కదా. ప్రపంచానికి ఈ విషయాల గురించి తెలియదు. వన్-వన్ నుండి వీరి రాజ్యము ప్రారంభమవుతుంది. మనం ఈ విధంగా తయారవుతున్నామని మీకు తెలుసు. పిల్లలను తండ్రి తనకన్నా ఉన్నత స్థాయిలోకి తీసుకువెళ్తారు, అందుకే బాబా నమస్తే చెప్తారు. జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుడు, జ్ఞాన లక్కీ సితారలు. మీరు అదృష్టవంతులు. బాబా పూర్తిగా, అర్థ సహితంగా నమస్తే చెప్తారు అన్నది మీరు అర్థం చేసుకుంటారు. తండ్రి వచ్చి ఎంతో అపారమైన సుఖాన్ని ఇస్తారు. ఈ జ్ఞానము కూడా చాలా అద్భుతమైనది. మీ రాజ్యము కూడా అద్భుతమైనది. మీ ఆత్మ కూడా అద్భుతమైనది. రచయిత మరియు రచనల ఆదిమధ్యాంతాల పూర్తి జ్ఞానము మీ బుద్ధిలో ఉంది. మిమ్మల్ని తమ సమానంగా తయారుచేయడానికి ఎంత కృషి చేయాల్సి ఉంటుంది. ప్రతి ఒక్కరిదీ కల్పక్రితం యొక్క అదృష్టమే, అయినా కూడా తండ్రి పురుషార్థం చేయిస్తూ ఉంటారు. అష్ట రత్నాలుగా ఎవరవుతారు అన్నది చెప్పలేరు. చెప్పే పాత్రనే లేదు. మున్ముందు మీరు మీ పాత్ర గురించి కూడా తెలుసుకుంటారు. ఎవరు ఎటువంటి పురుషార్థం చేస్తారో, అటువంటి భాగ్యాన్ని తయారుచేసుకుంటారు. తండ్రి మార్గాన్ని తెలియజేసేవారు, ఇక ఎవరెంత దానిపై నడుచుకుంటే అంత. వీరినైతే సూక్ష్మవతనములో చూడనే చూస్తున్నారు. ప్రజాపిత బ్రహ్మా తోడుగా కూర్చుని ఉన్నారు. బ్రహ్మా నుండి విష్ణువుగా అవ్వడము ఒక్క సెకెండ్ యొక్క పని. విష్ణువు నుండి బ్రహ్మాగా అవ్వడానికి 5000 సంవత్సరాలు పడుతుంది. ఈ విషయమైతే తప్పకుండా కరక్టే అని బుద్ధికి అనిపిస్తుంది. బ్రహ్మా-విష్ణు-శంకరులు, త్రిమూర్తులను తయారుచేస్తారు. కానీ వీరి గురించి ఎవరూ అర్థం చేసుకోకపోవచ్చు. ఇప్పుడు మీరు అర్థం చేసుకుంటారు. మీరు ఎంత పదమాపదమ భాగ్యశాలి పిల్లలు. దేవతల పాదాలలో పద్మాలను చూపిస్తారు కదా. పదమపతి అన్న పేరు కూడా ప్రసిద్ధమైనది. పేదవారు, సాధారణమైనవారే పదమపతులుగా అవుతారు. కోటీశ్వరులైతే ఎవరూ రానే రారు. 5-7 లక్షలు ఉన్నవారిని సాధారణమైనవారు అని అంటారు. ఈ సమయములో 20-40 వేలంటే అసలేమీ కానే కాదు. పదమపతులు ఎవరైనా ఉన్నా, అది కూడా ఒక్క జన్మ కోసమే. మహా అయితే కాస్త జ్ఞానము తీసుకుంటారు. అర్థం చేసుకుని స్వాహా అయితే చేయరు కదా. ఎవరైతే మొదట్లో వచ్చారో వారు మొత్తం అంతా స్వాహా చేసేవారు. వెంటనే అందరి ధనము కార్యంలో ఉపయోగపడింది. పేదవారిదైతే తప్పకుండా ఉపయోగపడుతుంది. ఇప్పుడు సేవ చెయ్యండి అని షావుకారులకు చెప్పడం జరుగుతుంది. ఈశ్వరీయ సేవ చేయాలనుకుంటే సెంటర్లను తెరవండి. శ్రమ కూడా చేయండి. దైవీ గుణాలను కూడా ధారణ చేయండి. తండ్రి కూడా పేదల పెన్నిధిగా పిలవబడతారు. భారత్ ఈ సమయంలో అందరికన్నా నిరుపేదగా ఉంది. భారత్ యొక్క జనాభాయే అన్నింటికన్నా ఎక్కువగా ఉంది ఎందుకంటే ప్రారంభంలోనే వచ్చారు కదా. ఎవరైతే బంగారు యుగంలో ఉండేవారో, వారే ఇనుప యుగంలోకి వచ్చారు. పూర్తిగా పేదవారిగా అయ్యారు. ఖర్చు చేస్తూ-చేస్తూ మొత్తమంతా సమాప్తం చేసారు. ఇప్పుడు మీరు మళ్ళీ దేవతలుగా అవుతున్నారని తండ్రి అర్థం చేయిస్తారు. నిరాకారుడైన భగవంతుడైతే ఒక్కరే. బలిహారము ఒక్కరిదే, ఇతరులకు అర్థం

చేయించడానికి మీరు ఎంత కృషి చేస్తారు. ఎన్ని చిత్రాలను తయారుచేస్తారు. ముమ్ముందు మంచి రీతిలో అర్థం చేసుకుంటూ ఉంటారు. డ్రామా యొక్క టిక్-టిక్ నడుస్తూనే ఉంటుంది. ఈ డ్రామా యొక్క టిక్-టిక్ గురించి మీకు తెలుసు. మొత్తం ప్రపంచం యొక్క పాత్ర ఉన్నది ఉన్నట్లుగా ఏక్యురేట్ గా కల్ప-కల్పము రిపీట్ అవుతూ ఉంటుంది. క్షణ-క్షణము అలాగే నడుస్తూ ఉంటుంది. తండ్రి ఈ విషయాలన్నింటినీ అర్థం చేయిస్తారు, అయినా కూడా మన్మనాభవ, తండ్రిని స్మృతి చేయండి అని చెప్తారు. కొందరు నీటిని లేక నిప్పును దాటుతారు, దాని వలన లాభమేముంది. దీని ద్వారా ఆయుష్షు ఏమైనా పెరుగుతుందా. అచ్ఛా, మధురాతి-మధురమైన సికీలధే ఆత్మిక పిల్లలకు బాప్ దాదాల ప్రియస్మృతులు, గుడ్ నైట్.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సత్యమైన బ్రాహ్మణులుగా అవ్వాలి. లోపల ఏ లోపాన్ని ఉంచుకోకూడదు. స్వదర్శన చక్రధారిగా అయి శంఖధ్వనిని చేయాలి. వ్యాపారాలు చేస్తూ కూడా ఈ కోర్సును చేపట్టాలి.

2. తండ్రి సమానముగా దయార్ద్ర హృదయులుగా అయి అంధులకు చేతికర్రగా అవ్వాలి. మాత-పితలను ఫాలో చేసే ఉన్నతమైన పురుషార్థం చేయాలి. తమ కాళ్ళపై తాము నిలబడాలి, ఎవరినీ ఆధారముగా చేసుకోకూడదు.

వరదానము:- సదా ప్రభువును హాజరై ఉన్నారని భావిస్తూ తోడును అనుభవం చేసే కంబైండ్ రూపధారి భవ

పిల్లలు తండ్రిని స్నేహంతో ఎప్పుడు స్మృతి చేసినా, సమీపతను మరియు తోడును అనుభవం చేస్తారు. హృదయపూర్వకంగా బాబా అని అన్నారంటే హృదయాభిరాముడు హాజరవుతారు. అందుకే ప్రభువు హాజరై ఉన్నారు, ప్రభువు ప్రస్తుతం హాజరై ఉన్నారు అని అంటారు. స్నేహం యొక్క విధి ద్వారా ప్రతి స్థానములో ప్రతి ఒక్కరి వద్ద ప్రభువు హాజరవుతారు, అనుభవం చేసినవారికే ఈ అనుభవం గురించి తెలుసు. చేసేవారు మరియు చేయించేవారు అని మహిమ ఉందంటే చేసేవారు మరియు చేయించేవారు కంబైండుగా అయ్యారు కదా. ఇటువంటి కంబైండ్ రూపధారులు సదా తోడును అనుభవం చేస్తారు.

స్లోగన్:- మనసును సదా ఆత్మిక ఆనందంలో ఉంచుకోండి - ఇదే జీవితం జీవించే కళ.